ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 235
పేజీలు : 3

ఆదివారం
29.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## గవర్నర్‌కు ఘన స్వాగతం




**టీ మీడియా,మార్చి 28,భద్రాచలం:** భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు శనివారం సారపాక ఐటీసీ హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ గవర్నర్కు స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక క్రతువులో పాల్గొనేందుకు విచ్చేసిన గవర్నర్ను మర్యాదపూర్వకంగా కలిసి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పట్టాభిషేక వేడుకల నిమిత్తం భద్రాద్రి ఆలయానికి బయలుదేరారు గ్రామంలో కట్టదుట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.స్థానిక ఈవెంట్‌లు

# "కా(ళ్ల)ల్లా" కి

# కేఎంసీ కీ దాసోహం



- 5 అంతస్థుల కు రు 549లు ఇంటి పన్న
- ప్రైవేట్ స్కూల్ కి కిరాయికి



**టీ మీడియా,మార్చి 28,ఖమ్మం బ్యూరో:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో మరో రు కోట్లు విలువ చేసే ఖహాని బైటకు వచ్చింది. అత్యంత రద్దీ ప్రాంతం అయిన స్టేషన్ రోడ్ లో నిర్మితం అయిన ఆయుదు అంతస్థు ల విలాస వంత మైన కాల్ల భవనం కు రు 549లు పన్నుగ రికార్డు ల్లో పేర్కొని యజమానికి కేఎంసీని దాస్యో హం చేసారు. ఇటీవల వరకు ఫంక్షన్ హాలు అని అక్కడ బోర్డు పెట్టారు.ఇప్పుడు ప్రైవేట్ స్కూల్ నిర్వాహణకిఇచ్చేసారు.స్కూల్ జోన్ అని బోర్డు పెట్టారు.ఎటువంటి ఫైర్ సేఫ్టీ పరికరాలు కూడా లేక పోవడం భవనం కు ఉన్న అనుమతులు పై అనుమానం కలిగిస్తోది. వివరాలు పరిశీ లిస్తే..ఖమ్మం పుట్టిల్లు,మెట్టిల్లు అయిన,వేరే ప్రాంతాల్లో పనిచేసి ప్రస్తుతం నగరం లోనే ఉన్నత స్థాయి ప్రభుత్వ హోదాలో ఉన్న అధికారిణి ఏమి చేస్తున్నారు అనేప్రశ్నలువస్తున్నాయి. ఈ అధికారిణి నివాసం ఉంటున్న అపార్ట్ మేంట్ అనుమతులు పైనఅనుమానం ఉన్నాయి.అక్కడి లిఫ్ట్ నిబంధన ల ప్రకారం ఉండాల్సిన బోయ్ లేరు.ఆ నిర్మాణం ప్రక్కనే ఉన్న అనుమతు ల్లెని నిర్మాణం లో కార్పొరేట్ విద్యాసంస్థ భారి కట్టెల పొయ్యి వంట శాల ఉంది.అయినా అటు వైపు కన్నెత్తి చూసిన దాకలాలు లేవు.అదే క్రమం లో స్టేషన్ రోడ్ లోని ఫంక్ష న్ హాలు వైపు వెళ్ల లేదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

### మున్సి పల్ రికార్డ్ ప్రకారం

స్టేషన్ రోడ్ లో ఉన్న ఈ అయిదు అంత స్థుల నిర్మాణం ఇంటి నెంబర్ ఖమ్మం మున్సి పల్ రికార్డు ల ప్రకారం 9-1-163,పిటి ఐ నెంబర్ 1106002256, కాల్లా పాపారావు (తండ్రి పేరు ఇతర వివరాలు లేవు )అనే పేరు ఉంది. నివాస గృహం గ పేర్కొన్నారు. పన్ను 6నెలల కు రు 549లు గ చూపారు. 2025-2026 ఆర్థిక ఏడాది కి కూడా ఏప్రియల్ 9 న పాపారావు యూపీ ఐ ద్వారా చెల్లించారు. ప్రక్కనే ఉంది అని చెప్ప బడుతున్న ఇంటి నెంబర్ 9-1-164,కాల్లభాస్కర్ రావు యజీమానిగా (పి టీ ఐ నెంబర్-1106002287) నివాసం, ఇంటి పన్ను రు 995 లు ఆరు నెలల కు ఉంది.

## 'సేవ్ సింగరేణి' బైక్ ర్యాలీ



**టీ మీడియా, మార్చి 28, రుద్రంపూర్:** సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే నూతన బొగ్గు బ్లాకులను తక్షణమే ప్రారంభించాలని, కార్మికులపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని కోల్ ఇండియా తరహాలో కంపెనీయే భరించాలని, లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారంసింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న 'సేవ్ సింగరేణి జాతా'లో భాగంగా రుద్రంపూర్ ప్రాంతంలో ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్మికులు పాల్గొన్న ఈ ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. యాజమాన్య తీరుపై నిప్పులు చెరిగారు. పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డును కొనసాగించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.. మార్చి 30న ముగియనున్న ఈ జాతారలో

మిగతా 3లో...

# ఈఎంసీ బడ్జెట్ రూ.72.34 కోట్లు

- ఆరు రెట్లు పెంపుతో అంచనా
- అసంతృప్తి వ్యక్తం చేసిన విపక్ష కౌన్సిలర్లు




**టీ మీడియా, మార్చి 28, ఖమ్మం రూరల్ :** 2026-27 సంవత్సరానికి గాను ఏదులాపురం మున్సిపాలిటీ కౌన్సిల్ అంచనా బడ్జెట్ రూ.72.34 కోట్లుగా ప్రకటించడం జరిగింది. శనివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అధ్యక్షతన జరిగింది. 2026- 27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్‌ను అందుకు సంబంధించి ఖర్చుల వివరాలను తెలుపుతూ మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ బడ్జెట్ ప్రతిపాదనలో పాలకవర్గం ముందుంచారు. ఇందుకు సంబంధించిన పూర్తి నివేదికను పాలకవర్గ సభ్యులకు అందజేశారు. సాధారణంగా ఏ పాలకవర్గ బడ్జెట్ అయినప్పటికీ ప్రస్తుత బడ్జెట్ కు వచ్చే ఏడాది బడ్జెట్ కు కొంత శాతం అంచనాలను పెంచుతూ అంచనా బడ్జెట్ నివేదికను తయారు చేయడం జరుగుతుంది. 2025- 26 సంవత్సరానికి సంబంధించి ఇదే మున్సిపాలిటీ బడ్జెట్ రూ 9.71 కోట్లుగా ఉంది. పూర్తి నివేదిక ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.9.19 కోట్లు. వివిధ అభివృద్ధి పనులు ఉద్యోగుల జీతభత్యాలకు ఇతర అవసరాలకు ఖర్చులు పోగా రూ.51.28 లక్షలు మాత్రమే మిగిలి ఉంది.తొలి ఏడాది బడ్జెట్ రూ.9 కోట్లు కాగా మరుసటి ఏడాది రూ.72 కోట్లు ఎలా సాధ్యమని విపక్ష సభ్యులు తమ అనుమానాలను, సందేహాలను కౌన్సిల్ సమావేశంలో వ్యక్తపరిచారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో ఇంచుమించు రూ.15 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు సైతం జరిగాయని పనులు కూడా ప్రారంభం కాలేదని, ఇలాంటి పరిస్థితుల్లో వాస్తవిక బడ్జెట్ రూపకల్పన చేయకుండా ఆశల పల్లకిలో ఉంచి అంకెల గారడీగా అంచనా బడ్జెట్‌ను వేయడం సరికాదని కౌన్సిల్ సమావేశంలో తమ అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అయితే వాస్తవంగా రూ.9 కోట్ల బడ్జెట్ రెవెన్యూ ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధుల ఆధారంగా అంచనా బడ్జెట్ ను తయారు చేయడం జరిగిందని కౌన్సిల్ సభ్యులకు సంబంధిత అధికారులు చెప్పడం కోసం మెరుపు.ప్రస్తుతం మున్సిపాలిటీలో 32 వార్డులు ఉన్నాయని, వచ్చే ఏడాది నాటికి రూ.72 కోట్ల నిధులు వెచ్చిస్తే యావత్ మున్సిపాలిటీ సర్వాంగ సుందరంగా తయారవుతుందని కౌన్సిల్ సభ్యులు, అధికారులు చైర్‌పర్సన్ ముందు తమ కోరికను వెలుబుచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో తమ వార్డులలో మిషన్ భగీరథ పైపు లీకేజీలు వస్తేనే సరి చేయలేని దుస్థితి నెలకొందని, ఇలాంటి సమయంలో ఇన్ని కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి ఆశలు రేకెత్తించడం సరికాదని వారు తెలిపినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో అంచనా బడ్జెట్ నిజమైతే ఇంతకంటే సంతోషం ఇంకేం ఉంటుందని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశం అనంతరం చర్చించుకున్న సందర్భం నెలకొంది. ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, పలువురు మున్సిపల్ అధికారులు, ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిలో దూకిన తల్లి,బిడ్డ

- కాపాడిన మత్స్యకారులు

**టి మీడియా, మార్చి 28, భద్రాచలం :** భద్రాచలం గోదావరి వంతెన పై శనివారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఓ మహిళ తన చిన్నారితో సహా వంతెనపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.స్థానికుల కథనం ప్రకారం పాల్వంచకు చెందిన సదరు మహిళ శనివారం మధ్యాహ్నం తన బిడ్డతో కలిసి భద్రాచలం గోదావరి వంతెన వద్దకు చేరుకుని చిన్నారితో సహ నదిలోకి దూకింది. గమనించిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో స్థానికంగా ఉన్న మత్స్యకారులు వారిని వెంటనే కాపాడారు.క్షేమంగా తల్లీబిడ్డను బయటకు తీసుకువచ్చి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వారి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# మహిళా డిగ్రీ కళాశాలలో 'స్నేహ విద్య' వేడుకలు.

**టీ మీడియా ,మార్చి 28 ,కొణిజర్ల :**తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం , వీడ్కోలు వేడుకలను 'స్నేహ విద్య' పేరుతో శనివారం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రీజియన్ కో–ఆర్డినేటర్ ఎ.అరుణ కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్యార్థినులకు కెరీర్ పరంగా అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడానికి ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేయాలని సూచించారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రజిత మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే పట్టుదల అవసరమని పేర్కొన్నారు. తనికెళ్ళ సర్పంచ్ సరళ కళావతి, భాస్కర్ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణతో కూడిన చదువే భవిష్యత్తుకు పునాది అని తెలిపారు. అకాడమిక్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. రజనీ, వైస్ ప్రిన్సిపాల్ బి. రాజేశ్వరి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ

- **గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఎంపీ బాబురావు**



**టీ మీడియా ,మార్చి 28 ,కొణిజర్ల:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత విశ్వజ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఎంపీ బాబురావుని మంగళవారం నియమించారు. ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశంలో బాబురావుని జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెల 14 న తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేటటువంటి డాక్టర్ అంబేద్కర్ మహనీయుని యొక్క వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలకు ఉన్నత ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశంలో ప్రజలకు ఎన్నో హక్కులు కల్పించి స్వేచ్ఛ స్వాతంత్రంతో హక్కులతో జీవించే మహత్తర భాగ్యం కల్పించి రాజ్యాంగాన్ని రచించిన మహా జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకలను ఎంతో ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. మహోన్నత త్యాగశీలి భారతదేశంతో పాటు ప్రపంచాలు గర్వించదగినటువంటి మహోన్నత త్యాగమూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారి వేడుకలను జయప్రదం చేయాలని అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గ్రామాల్లో మండలాల్లో నియోజకవర్గాల్లో పట్టణాల్లో జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించాలని బాబురావు విజ్ఞాపన చేశారు. తమకు ఉత్సవ కమిటీకి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియామకం కావటానికి సహకరించినటువంటి జిల్లా ఉన్నత అధికారులకు, కుల సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు చేయాలి.

- **సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి.**

**టీ మీడియా, మార్చి 28 ,కొణిజర్ల:**మార్కెఫెడ్ ద్వారా ఎటువంటి షరతులు లేకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కొనిగోలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొణిజర్ల మండల నాయకుల డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ అరుణ కు శనివారం వినతిపత్రం అందించి నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు 2400 రూపాయలు మద్దతు దర ప్రకటించినా . అట్టి ప్రకటన నేడు అమలకు నోచుకోకపోవడంతో. మొక్కజొన్న రైతులు ఆరుగాలం చెమటోడ్చి పంటలు వేసి,అకాల వర్షాలు, తుఫాన్ల దెబ్బలకు నష్టాన్ని చవి చూసినా, అంతో ఇంతో పంట పండి చేతికొచ్చి, చేసిన అప్పులు కట్టుకోవాలన్నా కూడా ప్రభుత్వం నుండి మార్కెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ,నేడు రైతులు దళారీల రాజ్యానికి బలయ్యే అవకాశం దాపరించిందనడం లో సందేహం లేదనిపిస్తుంది. రైతుల కష్టంపై ప్రభుత్వం దృష్టిపెట్టి, ఇచ్చిన మద్దతు ధర ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే మార్కెఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కంపసాటి శివ, చెరుకుమల్లి పురుషోత్తం రావు,ఇలారపు శేషయ్య పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవి



**టీ మీడియా, మార్చి 28, ముదిగొండ :** మండల తహసీల్దార్‌గా రవి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కూసుమంచి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన, బదిలీపై ముదిగొండకు విచ్చేశారు. కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రవిని రెవిన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. సిబ్బంది ఆయనకు పూల మొక్క అందజేసి, సాదరంగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సునీతా ఎలిజబెత్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో రవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ మండల అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన రెవిన్యూ సేవలు అందించడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తహసీల్దార్ పేర్కొన్నారు.

## సింగరేణి ఉత్పత్తి లక్ష్యంలో సత్తుపల్లి అగ్రగామి

- **జి.ఎం కు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత**




**టి మీడియా, మార్చి 28, సత్తుపల్లి:** సింగరేణి సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా చేసి ఈ ఆర్థిక సంవత్సరంలో సత్తుపల్లి ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ను ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో శనివారం సన్మానం నిర్వహించారు. ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ ఏరియా ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ సత్తుపల్లి ఏరియా ఉత్పత్తి సాధనలో జి.ఎం చింతల శ్రీనివాస్ దిశ నిర్దేశంతో లక్ష్యం సాధించారన్నారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగస్తులు అధికారులు , యూనియన్ ప్రతినిధులు ఎవరికి వారు, వారి వారి కేటాయించిన పనులలో రక్షణతో నిర్వర్తించి ,నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోగలిగమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో పూర్తి చేయాలని సంస్థ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి కృషిచేయాలని , సింగరేణి సంస్థను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి.ఎం బొల్లం శ్రీనివాస్ , ప్రహల్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓ సి ) , సునీల్ వర్మ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి ) , సోమశేఖర్ ( డీ.జి.ఎం , జే.వి.ఆర్ సి.హెచ్ పి ) , రాజేశ్వరరావు ( మేనేజర్ , జే.వి.ఆర్ ఓసి) , రామకృష్ణ ( మేనేజర్ , కిష్టారం ఓసి ) ఇతర అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# అచ్చెమ్మ అత్త బాగున్నావా..!

- **ఆప్యాయంగా పలకరించిన మంత్రి తుమ్మల**



**టి మీడియా, మార్చి 28, దమ్మపేట:** దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శనివారం ఉదయం ఆసక్తికరమైన సంఘటన జరిగింది. మంత్రి తుమ్మలబాల్యంలో తనను ఆమె భుజాలపై వేసుకొని ఆడించిన అచ్చెమ్మ అత్తను చూడగానే అచ్చెమ్మ అత్తా బాగున్నావా అని ఆమెను మంత్రి తుమ్మల ఆప్యాయంగా పలకరించారు. అచ్చెమ్మ అత్త ఏమైనా పనిమీద వచ్చావా అని మంత్రి తుమ్మల ఆమెను అడగ్గా, లేదు బాబు నిన్ను చూసి చాలా కాలం అయిందని, చూడాలనిపించి వచ్చానని ఆమె సమాధానం ఇచ్చారు. వీరు ఇద్దరి మధ్య అలనాటి బాల్య విశేషాలు ముచ్చటిస్తూ ఆమెతో మంత్రి తుమ్మల సరదాగా కాసేపు గడిపారు.

## సింగరేణి తహసీల్దార్‌గా ఓరుగంటి వెంకటేర్లు



**టీ మీడియా,మార్చి28,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండల తహసీల్దార్‌గా ఓరుగంటి వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు చేపట్టారు. నేలకొండపల్లి తహసీల్దార్‌గా పని చేస్తున్న ఆయనను డిప్యూటేషన్‌పై సింగరేణి మండల తహసీల్దార్‌గా నియమితులైనారు. సింగరేణి తహసీల్దార్‌గా పని చేసిన అనంతుల రమేష్ పూర్వ స్థానమైన కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటీవ్ అధికారిగా బదిలీ ఆయ్యారు. సింగరేణి మండల తహసీల్దార్‌గా నియమితులైన ఓరుగంటి వెంకటేశ్వర్లును, బదిలీపై వెళ్తున్న అనంతుల రమేష్‌లను సింగరేణి ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయ సూపర్నిటెండెంట్ రమేష్‌లు శాలవతో సన్మానించారు.

## సింగరేణి మండలంలో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**టీ మీడియా,మార్చి28,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ శ్రీజ (స్థానిక సంస్థలు) శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి, ఎటువంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, పలు సమస్యలపై అధ్యాపకులతో చర్చించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న మైదానాన్ని మండల క్రీడాకారుల కోసం మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలని స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) కోరగా, దీనిపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తదుపరి రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి, అక్కడి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి అభ్యాసం, సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. శ్రీనివాస్,ఎంపీఓ.మల్లెల రవీంద్ర ప్రసాద్,పిఆర్ ఏఈ ఎం.రాజశేఖర్, సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), పంచాయతీ కార్యదర్శి నెహ్రూ ,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి దిశగా సింగరేణి గ్రామం

- **సింగరేణి సర్పంచ్ మేదర్ వీర ప్రతాప్ (టోనీ)**

**టీ మీడియా,మార్చి28, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ఆట స్థలాన్ని మినీ స్టేడియంగా అభివృద్ధి చేసే దిశగా అధికారులు సర్వే నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాల మేరకు ఈ సర్వే చేపట్టడం జరిగింది. ఈ సర్వే ని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి తహసిల్దార్ వి. వెంకటేశ్వర్లు, ఎంపీఓ.మల్లెల రవీంద్ర ప్రసాద్, పీఆర్ఏఈ. రాజశేఖర్, సింగరేణి కార్యదర్శి నెహ్రూ, సింగరేణి జిపిఓ బంపర్ ,సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## వారాంతపు సంత వేలం పాట

**టీ మీడియా, మార్చి 28, బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర్, సారపాక పంచాయతీల్లో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి గాను వారాంతపు సంత వేలం పాటలకు సంబంధించి సోమవారం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆయా పంచాయతీల సర్పంచులు బొర్రా సుభద్ర, గుగులోత్ కిశోర్‌నాయక్ శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.



మోరంపల్లిబంజర్ పంచాయతీలో సోమవారం ఉదయం 11 గంటలకు, సారపాక పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సంత వేలం పాటలు ఉన్నతాధికారుల సమక్షంలో జరుగుతాయని, నిబంధనలకు అనుగుణంగా జరిగే వేలం పాటలకు పాటదారులు సకాలంలో హాజరవ్వాలని, పూర్తి వివరాలకు పంచాయతీల్లో సంప్రదించాలని వారు కోరారు.

## లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయొద్దు

**-- టీయూసీఐ డిమాండ్**

**టీ మీడియా,మార్చి 28,జూలూరు పాడు :** కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనా లను దెబ్బతీస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయకూడదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు ఏదులాపురం గోపాలరావు డిమాండ్ చేశారు. ?శనివారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఆటో అడ్డా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 30న చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ఈ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. కేరళ తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కోడ్‌లను వ్యతిరేకిస్తూ శాసనసభలో తక్షణమే తీర్మానం చేయాలన్నారు.రాష్ట్ర వార్తలపారిశ్రామిక సంబంధాల కోడ్, వేతన కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత-ఆరోగ్య కోడ్‌లు కార్మికుల బతుకులను ఛిన్నాభిన్నం చేస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 30న అన్ని జిల్లా కేంద్రాల్లో లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు, అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో టీయూసీఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్ధు, నాయకులు వీరభద్రం, అరుణ్, సురేశ్, నరేశ్ పాల్గొన్నారు.



## మెడికల్ బోర్డు నిర్వహించండి.

**సింగరేణి యాజమాన్యానికి కార్మికుల హెచ్చరిక**

**టీ మీడియా,మార్చి 28,రుద్రంపూర్:** జూలై, నవంబర్ నెలల్లో అర్హత కలిగి ఉన్నప్పటికీ మెడికల్ అన్‌ఫిట్‌గా ప్రకటించని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలని సింగరేణి యాజమాన్యాన్ని టీజీబీకేఎస్ కోరింది. మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యం నిర్వహించారు. అనంతరం గని మేనేజర్లు, డిపార్ట్‌మెంట్ హెడ్‌లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విజిలెన్స్‌లో ఉన్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాలు తక్షణమే నెరవేర్చాలని తెలిపారు. గత సంవత్సరం నుండి మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న రెండు వేలకు పైగా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. అలాగే వీకే కోల్ మైన్‌లో సింగరేణి యంత్రాలతో, సింగరేణి ఉద్యోగులతోనే బొగ్గు వెలికి తీయాలని పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్‌లో ఉన్న ఖాళీలను పీవీకే అండర్ గ్రౌండ్ కార్మికులతో పారదర్శకంగా, ఎటువంటి పైరవీలు లేకుండా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బోరింగ్ శంకర్, గిన్నారపు మహేందర్, నేమిళ్ల వెంకటేశ్వర్లు, రాజకుమార్, కృష్ణయ్య, వెంకట్, విజయ్ కుమార్, జిమ్మిడి అనుదీప్, రాజేశ్వరరావు, బాలాజీ, గడప రాజేష్, అన్వర్ పాషా, సుధాకర్ పాల్గొన్నారు.



# మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**• రైతు సంఘం జిల్లా నాయకుడు ప్రతాపనేని**

**టీ మీడియా, మార్చి 28, ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా నాయకుడు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీఓ శ్రీదేవికి అందజేశారు. రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి మామిండ్ల మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో మొక్కజొన్న పంటను రైతులు విస్తారంగా పండించారని, పంటను అమ్ముకునేందుకు మార్కెట్ కు వెళితే దళారీ చేతిలో మోసపోతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటను కొనుగోలు చేయాలన్నారు.అకాల వర్షాలు పడుతున్నా, రైతులు పండించిన పంటలు తడిసి ముద్దవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం



రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంఘాలకతీతంగా రైతులను సేకరించి ప్రభుత్వంపై ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వడ్లమూడి నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు చావా నాగేశ్వరరావు, జక్కంపూడి నాగేశ్వరరావు, ఏటుకూరి ప్రసాదరావు, రెంటాల నాగేశ్వరరావు, ప్రజానాట్య మండలి నాయకుడు నందిగామ కృష్ణ, గిరిజన సంఘం నాయకులు భూక్య నాగేశ్వరరావు, నందిపాటి లక్ష్మయ్య, కష్టాల ఆంటోని పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖను అభినందించిన మంత్రి తుమ్మల

**టీ మీడియా,మార్చి 28,భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా యంత్రాంగాన్ని మంత్రి తుమ్మల అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు.స్థానిక ఈవెంట్‌లు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.



## రాజీ మార్గమే రాజమార్గం

**న్యాయమూర్తి వసంత్ పాటిల్**

**టీ మీడియా,మార్చి 28,కొత్తగూడెం:** ?కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి,లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదిక అని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగనంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా, న్యాయమూర్తి మాట్లాడుతూ... ?రాజీ మార్గమే రాజమార్గమని రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలు స్నేహపూర్వక వాతావరణంలో తమ కేసులను పరిష్కరించుకొనుటకు సువర్ణ అవకాశమని తెలిపారు. పలు కేసులను ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో రాజీ పడాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారమైతే కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని, దీనివల్ల సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయని వివరించారు. కేసుల పరిష్కారంతో ఇరువార్గాలకు స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది. ?లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కక్షిదారులకు పులిహోర, మంచినీళ్లు సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో కల్పించారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరితా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, మెజిస్ట్రేట్స్ సుచరిత, బత్తుల రవికుమార్, వినయ్ కుమార్, సాయి శ్రీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు కోర్ట్ సిబ్బంది, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 'సేవ్ సింగరేణి' బైక్ ర్యాలీ

సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఏకమై తమ హక్కులను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలి.ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ అన్-ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లకు, వివిధ కారణాలతో ఆగిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, ఎన్-1 సర్క్యులర్‌ను రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కా ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు వీరభద్రం, వై వి రావు, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి,గట్టయ్య, సందేబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాము, గుమ్మడి వీరయ్య, హీరాలాల్,ఎంఆర్కె ప్రసాద్,కమల్, మధు కృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



## తహాశీల్దారుగా సైదులు బాధ్యతలు స్వీకరణ

**టీ మీడియా,మార్చి 28,కూసుమంచి:** కూసుమంచి నూతన తహాశీల్దారుగా సైదులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు పనిచేసిన తహసీల్దార్ రవికుమార్ బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ గా పనిచేస్తున్న సైదులను కూసుమంచికి బదిలీ చేయగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూభారతి పథకానికి కూసుమంచి మండలంను ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, సిబ్బంది అందర్ని కలుపుకుని కచ్చితంగా రైతులు మేలు జరిగే విధంగా పనిచేస్తామని హామి ఇచ్చారు.